# Eenadu

## 300 పశువైద్యుల ఉద్యోగాలు భర్తీ: ప్రత్తిపాటి

అనంతపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 300 పశువైద్యుల ఉద్యోగాలను భర్తీ చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అనంతపురం జిల్లాలో ఎండుతున్న వేరుసెనగ పంటకు రక్షక తడులు అందించే కార్యక్రమాన్ని మంత్రి సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన మంత్రులు పరిటాల సునీత, పల్లెరఘునాథరెడ్డిలతో కలిసి అనంతపురంలో విలేకరులతో మాట్లాడారు. ఏపీపీఎస్సీ ద్వారా కాకుండా శాఖాపరంగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతలో అత్యవసర వర్షాభావ పరిస్థితిని ప్రకటించినట్లు తెలిపారు. వేరుసెనగ పంటను కాపాడేందుకు నాలుగు రోజుల్లో జిల్లా అంతటా రక్షక తడి అందిస్తామని మంత్రి ప్రతిపాటి వివరించారు.